క్లుప్తంగా

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

డోర్నకల్: వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక పెద్ద చెరువు వద్ద నిమజ్జనం కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను బుధవారం పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, సీఐ బి.రాజేష్, కౌన్సిలర్ బోరగల్ల శరత్, నాయకులు మాదా శ్రీనివాస్, హనుమంతరావు పాల్గొన్నారు.

నగదు, బియ్యం అందజేత



గార్ల: గార్లలో ప్రతిష్ఠించిన 31 వినాయకుడి విగ్రహ మండపాలకు దాత బానోత్ హతీరాం రూ.93వేల నగదుతోపాటు, 25కేజీల బియ్యం బస్తాను అందజేశారు. బుధవారం గార్ల పట్టణంలో ప్రతిష్ఠించిన ఒక్కో విగ్రహం వద్దకు వెళ్లి నిమజ్జన ఖర్చుల కోసం రూ.3వేల నగదు, అన్నదానం కోసం 25 కేజీల బియ్యం బస్తాను మండప నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రావూరి వెంకట్రామయ్య, వెంకట్‌రెడ్డి, గుండా వెంకట్‌రెడ్డి, ఆళ్ల సాంబశివరావు, ఝాన్సీలక్ష్మి, వెంకట్‌లాల్, తాళ్లపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి..



గూడూరు: విధినిర్వహణలో అటవీ సంపదను రక్షించబోయి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎఫ్‌డీఓ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో బుధవారం అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి నివాళులర్పించారు. లో ఎఫ్ఆర్వో సురేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

గంగారం: అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గంగారం రేంజ్ అధికారి శ్రీనివాసన్, సతీష్, కర్ణానాయక్, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

గడువు పెంపు

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు గడువు ఈనెల 30వరకు ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, కోఆర్డినేటర్ హతీరాంనాయక్ ఆదివారం తెలిపారు. ఇంటర్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ఆన్‌లైన్ లోwww.bsoauonine.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫోన్ 73829 29705 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గణనాథుడికి పూజలు

తొర్రూరు: సమాజంలో చేపడుతున్న సేవ కార్యక్రమాల్లో అన్నదానం ఎంతో గొప్పదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్, జేబీ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన, పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మట్టిగణపతికి బుధవారం భక్తులు గరికతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయాలి

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మ, ధర్మారపు కనకయ్య కాలనీ, జగ్జీవన్‌రామ్ కాలనీ, కేటీఆర్ కాలనీలకు గృహజ్యోతి పథకాన్ని వర్తింజేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కోండ్ర ఎల్లయ్య, గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. విద్యుత్‌శాఖ డివిజనల్ కార్యాలయంలో డీఈ పి.విజయ్‌కి బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా పేదలు ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారని, విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ స్పందించి పేదల ఇళ్లకు మీటర్లు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పులి శ్రీను, గుట్టయ్య, భిక్షపతి, ఉపేందర్, క్రాంతి పాల్గొన్నారు.

ప్రారంభమైన బీఫార్మసీ పరీక్షలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు.

వరద బాధితులను ఆదుకుంటాం

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్/మహబూబాబాద్: భారీ వర్షాలతో పంటలు కొట్టుకుపోయిన రైతులను, నష్టంవాటిల్లిన ప్రజలను ఆదుకుంటామని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ఉమ్మడి మల్యాల గ్రామపంచాయతీ పరిధిలోని తండాల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ బుధవారం విస్తృతంగా పర్యటించి కొట్టుకుపోయిన రైతుల పొలాలు, తెగిపోయిన చెరువు కట్టలు, వాగులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇళ్లు కూలిపోయిన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. పంట నష్టపోయిన పొలాల్లో ఎకరానికి రూ.5వేల చొప్పున ఇస్తామన్నారు. గొర్రెలు చనిపోతే రూ.5వేలు, గేదెలు, ఆవులు చనిపోతే రూ.50వేలు, ఇసుక దిబ్బలతో పూర్తిగా నష్టపోయిన రైతులను అధిక మొత్తంలో ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, నాయకులు వేల్పుల ఈశ్వర్, లాలావత్ రమేష్, భూక్య సుందర్ నాయక్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రం శివారు మున్నేరు వాగు వద్ద బారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.



మహబూబాబాద్ రూరల్: మల్యాలలో రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు వద్ద నిర్వహించే గణనాథుల నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నిజాం చెరువును బుధవారం ఎమ్మెల్యే మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ సీహెచ్ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కౌన్సిలర్ పోతురాజు రాజు, కోఅప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్, ఏఈ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మానుకోటలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

సాయం అందించడంలో ప్రభుత్వాలు విఫలం

గార్ల: రాష్ట్రంలో వరద బాధితులకు సాయం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆరోపించారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సీఐటీయూ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో వందలాది ఇళ్లు కొట్టుకుపోయానని, ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ కేంద్ర ప్రభుత్వం వరద బాధితులకు నిధులు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో వరదలకు రూ.5000 కోట్లు నష్టం వాటిల్లిందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని డిమాండ్ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు స్పెషల్‌గ్రాంట్ ద్వారా అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీఐటీయూ తరపున మహబూబాబాద్ జిల్లాకు రూ.50,000, ఖమ్మం జిల్లాకు రూ.లక్ష విరాళం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు సాధుల శ్రీనివాస్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు రమ, మాధవి, జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, రాజమౌళి, నాగన్న, వీరన్న, మల్లయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలపాలి

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మానుకోట జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని రాజ్యసభ మాజీ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అనంతరం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ అనేక హామీలను ఇచ్చి ప్రజలను, రైతులను, యువకులను, మహిళలను మోసం చేసి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళీ, రాష్ట్ర నాయకులు శశివర్ధన్‌రెడ్డి, యాప సీతయ్య, భాస్కర్‌రెడ్డి, రాణాప్రతాప్, వెంకన్న, సంగీత, జిల్లా నాయకులు శ్యామ్‌సుందర్‌శర్మ, పైండ్ల శ్రీనివాస్, గద్దం అశోక్, ఇందు భారతి పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు రశీదు అందజేస్తున్న మోహన్‌రావు

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక



రమేష్, అధ్యక్షుడు

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ సమక్షంలో మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గంగిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెలిదే సురేష్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి విదయ్యసాగర్, మహిళా కార్యదర్శిగా మాటేడు ఉమాదేవి, కార్యదర్శిగా కొలిపాక బాలరాజు నియమితులయ్యారు.

ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



తొర్రూరు రూరల్: ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల ప్రధాన కార్యదర్శిగా అరిపిరాల స్కూల్‌లో విధులు నిర్వర్తిస్తున్న గుంటుక శ్రీనివాస్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి బుధవారం తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా సంతోష్



కేసముద్రం: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన వోమ సంతోష్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గణేశ్ మండపాల వద్ద అన్నదానం

మహబూబాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులోని కాకతీయకాలనీ, సిగ్నల్ కాలనీలోని వినాయక మండపాల వద్ద బుధవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, కౌన్సిలర్ డొలాగర్ స్వాతి, నాయకులు శంకర్, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని చౌరస్తాలో గణపతి విగ్రహ సన్నిధిలో బుధవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై మాలోతు సురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో రమేష్, రమేష్, జగదీశ్వర్, శ్రీనువాస్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో పద్మశాలీ భవనం, బ్రహ్మంగారితండా కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాల వద్ద నిర్వాహకులు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్‌రెడ్డి, తరాల వీరేష్‌యాదవ్, సామల నర్సయ్య, సామల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో అన్నదానం..

క్రైం కార్నర్..

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన కొంపెల్లి యాదగిరి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా బుధవారం రాత్రి సికింద్రాబాద్ తండ గ్రామ శివారులో వాహనం అదుపుతప్పిపడిపోయి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

కారు ఢీకొని మహిళకు..

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పట్టాభి హేమలత అల్పాహారం కోసమని బజారుకు వచ్చింది. ఈక్రమంలో ఆమె నర్సంపేట బైపాస్ రోడ్డు వద్ద గల బేకరీ ముందు ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. వైద్యం కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

అలిగేటిలో వృద్ధురాలి మృతదేహం

బయ్యారం: ఈనెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధురాలి మృతదేహం బయ్యారం సమీపంలోని అలిగేటిలో బుధవారం లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గంధంపల్లి-కొత్తపేటకు చెందిన షేక్ జెహదా బీ(65) ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆమె అచూకీ కోసం కుటుంబసభ్యులు వెతికినప్పటికీ జాడ దొరకకపోవటంతో ఈవిషయంపై ఆమె పెంపుడు కుమారుడు అహ్మద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో బుధవారం ఇల్లెందు-మహబూబాబాద్ రహదారిపై బయ్యారం సమీపంలో ఉన్న అలిగేటి బ్రిడ్జి ప్రాంతంలో మృతదేహంను స్థానికులు గుర్తించారు. కాగా జీవితంపై విరక్తి చెంది ఏటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది.

తెలంగాణ ఉద్యమకారుడు మృతి

కురవి: మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రైతు కూలీసంఘం జిల్లా నాయకుడు మాలోత్ ఆలానాయక్ గుండెపోటుతో మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈమేరకు రాజోలు శివారు హరిదాసు తండా జీపీ పరిధిలోని బాలు తండాలో బుధవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, నంగారభేరి రాష్ట్ర అధ్యక్షుడు బీమానాయక్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత



టై, బెల్టులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు బుధవారం ఎంఈఓ పూల్ చంద్ టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ధారావత్ భద్రు, కాంప్లెక్స్ హెచ్ఎం పూజారి వీరయ్య, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం, స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాశ్, పవన్ రాజ్, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి భూక్య పూల్‌చంద్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఝాన్సీరాణి, రామసహాయం శ్రీధర్‌రెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4.50 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: అక్రమంగా తరలిస్తున్న 4.50 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటాన్నర పటిక పట్టుకుని 41 లీటర్ల గుడుంబా, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ చిరంజీవి, డీటీఎఫ్ సీఐ నీరజ తెలిపారు. ఈ మేరకు బుధవారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద కేసు వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇల్లెందు రోడ్డు, రైల్వే స్టేషన్, కురవి గేటు, సాలార్ తండా ప్రాంతాల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా రూట్ వాచ్, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇందులో గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం, పటికను కారు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుంచి నెల్లికుదురు మండలంలోని ఆలేరు గ్రామానికి రవాణా చేస్తున్న ఆలేరు గ్రామానికి చెందిన గుగులోత్ సైదులును అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా రైలు ద్వారా బెల్లం తీసుకువచ్చి కురవి మండలంలోని ఇస్లావత్ తండాకు ద్విచక్రవాహనం ద్వారా రవాణా చేస్తున్న ఇస్లావత్ నవీన్‌ను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్ కుమార్, వరంగల్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఎస్సై చంద్రశేఖర్, డీటీఎఫ్ ఎస్సై కిరీటి, సిబ్బంది వెంకన్న, సుమన్, నర్సింహారావు, ప్రభాకర్, రాజు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ చిరంజీవి, డీటీఎఫ్ సీఐ నీరజ

ఇనుగుర్తిలో శ్మశానవాటిక స్థల వివాదం

● స్థలం మాదేనంటూ ఆత్మహత్యాయత్నం

కేసముద్రం: మా స్థలంలో దహన సంస్కారాలు చేయొద్దంటూ చితికోసం తీసుకువచ్చిన కర్రలపై పడుకుని ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి యత్నించగా.. ఆ స్థలం శ్మశానవాటికదేనంటూ మరోవర్గానికి చెందిన వారు వారించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వివరాల ప్రకారం.. ఇనుగుర్తి గ్రామశివారు ఎస్సీకాలనీకి చెందిన గుజ్జునూరి వెంకటయ్య(82)అనే వ్యక్తి మంగళవారం అనారోగ్యంతో రాత్రి మృతి చెందాడు. ఈమేరకు మృతదేహానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానటికలో చితిని పేర్చేందుకు కర్రలు తీసుకొచ్చారు. ఇంతలో అక్కడి చేరుకున్న అదే గ్రామానికి చెందిన బొందయ్య కుటుంబ సభ్యులు ఈ స్థలం తమదే అని, ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహించొద్దని వారించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం మొదలైంది. ఇంతలో విషయం తెలుసుకున్న ఎస్సై మురళీధర్‌రాజు, పోలీస్‌సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలకు నచ్చ చెబుతుండగా బొందయ్య మనవడు వినోద్ ఈస్థలం తమదే అంటూ చితికర్రలపై పడుకొని ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నాకి యత్నించగా, పోలీసులు అడ్డుకుని నచ్చజెప్పారు. అనంతరం అక్కడికి తహసీల్దార్ దామోదర్ చేరుకుని ఎస్సైతో కలిసి ఇరువర్గాల వారితో మాట్లాడి నచ్చజెప్పారు. అనంతరం ఆ స్థలానికి పక్కన చితిని పేర్చి వెంకటయ్య అంత్యక్రియలు నిర్వహించారు.



చితిపై పడుకొని నిరసన తెలుపుతున్న వినోద్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

బాధితులకు చేయూత

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి వట్టివాగు పక్కనున్న వడ్డెర కాలనీలోని వరద బాధితులకు మాజీ మంత్రి హరీశ్‌రావు పంపించిన నిత్యావసరాలను మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, ఎండి.నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఐఎంఏ చేయూత

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో ఆకేరు వరదతో నష్టపోయిన బాధితులకు మహబూబాబాద్ ఐఎంఏ ప్రతినిధులు బాధితులకు చీరలను పంపిణీ చేశారు. నెహ్రూనాయక్, రూప్‌లాల్, సురేందర్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

బయ్యారం: ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన మండలంలోని కొత్త ఇర్సులాపురంలో ఇళ్లు కూలిపోయి నష్టపోయిన బాధితులకు బుధవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఐలయ్య, రమేష్, పాషా, పునేష్, వీరన్న, భాష్‌సింగ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జనవికాస సేవలు అభినందనీయం



తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలను నిరంతరం జనవికాస సంస్థ చేపడుతున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోలెపెల్లి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో మెడికేర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి తొర్రూరు వారి సహకారంతో చేపట్టిన వైద్యశిబిరాన్ని ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు నరేష్, రాజేష్, కిరణ్, సందీప్, అఖిల, అజయ్, పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్, సంస్థ ప్రతినిధులు రమా, సంధ్య, అండమ్మ, శోభ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

గార్ల: గణేశ్ మండపాల వద్ద అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక కేంద్రం అధికారులు బుధవారం భక్తులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఎస్ వీరేష్, సిబ్బంది చంద్రమౌళి, శ్రీనివాస్, ప్రసన్న, మహేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పెద్దవంగర: తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మొగులగాని ప్రమీలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశాడు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన పృథ్వీ యూత్ క్లబ్ ప్రతినిధులు బుధవారం అదే గ్రామానికి చెందిన నిరుపేద ఏర్పుగొండ అజయ్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా రూ. 25వేలు అందించి అండగా నిలిచారు. ఇటీవల మృతిచెందిన వీరస్వామి కుటుంబానికి రూ.3వేలు, పూనెం లచ్చమ్మ కుటుంబానికి రూ.2వేలు నగదును అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, రమేష్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

గూడూరు: మండల కేంద్రంలోని శివాలయం వీధికి చెందిన దానబోయిన నర్సయ్య, ఉప్పలమ్మ కొడుకు సారయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రి ఖర్చులకు రూ.4లక్షల ఎల్‌ఓసీని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితోపాటు జిల్లా నాయకుడు వాంకుడోతు కొమ్మాలు, రాసమల్ల యాకయ్య, చంటి స్వామి బుధవారం బాధితుడి తల్లికి అందించారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలి

బయ్యారం: ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరునాయక్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శివనాయక్, జిల్లా అధ్యక్షుడు భద్రునాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు భావ్‌సింగ్, శ్రీను, బిచ్చ, బాలాజీ, భాస్కర్ పాల్గొన్నారు.

రేపు కడివెండికి తరలిరావాలి

నెహ్రూసెంటర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద నివాళులర్పించేందుకు ఈనెల 13వ తేదీన చలో కడివెండికి తరలిరావాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

గంగారం: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను చైర్ పర్సన్ వేణుగోపాలచారీ, టెక్నికల్ మెంబర్ రమేష్, ఫైనాన్స్‌మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్‌నరేందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

రైతులను ఆదుకోవాలి

కురవి: భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటలకు పరిహారంతోపాటు కుంటలు, చెరువుల కట్టలకు, రోడ్లను మరమ్మతులు చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండా జీపీ పరిధిలోని జంగాల కుంట కట్ట తెగిపోవడంతో కట్టను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, రవినాయక్, గుండోజు శ్రీను, చొక్కయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి

కేసముద్రం: తెలంగాణ మలిదశ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల మలిదశ ఉద్యమకారులు గుగులోతు దస్రూనాయక్, చాగంటి కిషన్, దండు శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15న మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల విస్తృత సమావేశం ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలమోహన్, నర్సింహారెడ్డి,వెంకటయ్య, యాకయ్య, అశోక్‌స్టాలిన్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు రూరల్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) 50వ ఆవిర్భావ ఉత్సవాలను జయప్రదం చేయాలని సంఘం డివిజన్ అధ్యక్షుడు భూక్య నందీశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఆవిర్భావ ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామ్‌చరణ్, వెంకన్న, సంతోష్, వీరు, దేవేందర్ పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు

నర్సింహులపేట: మండల కేంద్రంలోని కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలో, మామోజీ తండాల్లో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌వీ సుజాత, సిబ్బంది ప్రసన్నకుమారి, శ్రీనువాస్, సునీత, సరస్వతి పాల్గొన్నారు.

క్రీడలకు పుట్టినిల్లు మానుకోట



జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

మహబూబాబాద్ అర్బన్: క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, క్రీడలకు పుట్టినిల్లు మానుకోట అని నలంద డిగ్రీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో బేస్ బాల్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ కుమార్, కల్లూరి ప్రభాకర్, సంజీవరావు, ఉపాధ్యక్షులు పద్మావతి పాల్గొన్నారు.